

# సకుటుంబ సమేత రామచంద్రుడు!

- తెలంగాణలోనే తొలి దేవాలయం
- రూ.16 కోట్ల అంచనాలతో ఆలయ నిర్మాణం
- ఆలయం వెలుపల ప్రత్యేకంగా హనుమంతుని విగ్రహం
- నేడు శ్రీరామ నవమి ఉత్సవాలకు సిద్ధం
- కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

శ్రీ రాఘవం దశరతాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్న దీపం
ఆజానుబాహుం అరవింద
దళాయతాక్షం శ్రీరామం భుయో:
భుయో: నమామ్యహమ్.

**శ్రీరామ, జయరామ అంటూ భక్త జనుల భజనలతో...నిత్య కీర్తనలతో శ్రీరామ మందిరాలు మారుమ్రోగనున్నాయి... సీతారామ స్వామి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు...వందల ఏళ్ళ క్రితం వెలసిన ఆలయాన్ని పునరుద్దరించి ఆధునిక విధానంలో నిర్మాణం చేపడుతున్నారు.. ఎక్కడైనా సీతారాముడు, లక్ష్మణ సమేతంగా ఆంజనేయ స్వామి విగ్రహాలతో కూడిన ఆలయాలు ఉంటాయి..కానీ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో మాత్రం శ్రీరాముడు, భతర, లక్షణ, శత్రృజ్ఞుడి సతీమణులతో కూడిన విగ్రహాలు చాలా అరుదు. అలాంటిదే గుమ్మడిదలలో సకుటుంబ సమేతంగా వెలసిన శ్రీరాముని విగ్రహాలతో కూడిన ఆలయాన్ని నూతనంగా చేపడుతున్నారు..కానీ ఆలయం వెలుపల ఆంజనేయ స్వామిని ఏర్పాటు చేయడం గమనార్హం. గుమ్మడిదలలో రూ.16 కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న అద్భుతమైన ఆలయంపై సిరి ప్రత్యేక కథనం...**



(గుమ్మడిదల -సిరిన్యూస్) శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం కొత్త రూపు దిద్దుకుంటుంది. మండల కేంద్రమైన గుమ్మడిదలలో పురాతన ఆలయంను తొలగించి నూతన ఆలయ నిర్మాణమును శ్రీకారం చుట్టారు. గుమ్మడిదల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల ప్రోత్సాహంతో దాతల సహకారంతో నూతన ఆలయ నిర్మాణం చేపట్టుతున్నారు. 16 కోట్ల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడంతో నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఆసక్తిగల భక్తులు ఎవరైనా ఆలయ నిర్మాణం కు తమ వంతు సహకారంగా విరాళాలు అందించవచ్చు అని ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి తెలిపారు.

## కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ చరిత్ర

400 సంవత్సరాల క్రితం ఈ ఆలయ నిర్మాణం పునరుద్ధరనమైనట్లు చరిత్ర చెబుతున్నాయి. ఈ ఆలయంలో రామలక్ష్మణ భరత శత్రజ్ఞులతో పాటు వారి భార్యల విగ్రహాలు ఉన్నాయి. విగ్రహాలు మరియు తోరణాలు నల్లరాయితో తయారు చేయబడి ఉన్నాయి రాముడు మరియు సీత ముందు భాగంలో ఉండగా లక్ష్మణుడు విల్లుతో రాముడు స్థానంలో ఉన్నాడు. అతని భార్య ఊర్మిళ అతని వెనుక ఉంది. భరతుడు రాముని వెనక జంతువుల వెంట్రుకలతో చేసిన చామరం విసన కర్రతో నిలబడి ఉన్నాడు. అతని భార్య మాండవి అతని పక్కనే ఉంది. శత్రుజ్ఞుడు గొడుగుతో నిలబడి ఉన్నాడు మరియు అతని పక్కన వేరే పదార్థాలతో చేసిన శృతి కీర్తి ఉంది. రాముడి శాశ్వత ఆరాధకుడైన హనుమంతునికి ఈ ఆలయంలో స్థానం లేదు ఆలయం వెలుపల హనుమంతుని విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శతజ్ఞుడు కుటుంబ సమేతంగా ఉన్న ఆలయం కేవలం గుమ్మడిదలలో మాత్రమే ఉందని చెప్పవచ్చు.



## నేడు శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణోత్సవం

మండల కేంద్రమైన గుమ్మడిదలలో శ్రీ రామ లక్ష్మణ భరత శత్రుఘ్న సమేత శ్రీ కల్యాణ రామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం నాడు శ్రీరామనవమిని పురస్కారించుకొని కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వంశపారంపర్య ధర్మకర్తలు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోనే అత్యంత వైభవంగా ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సీతారామ చంద్ర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో ఉదయం 10 గంటలకు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించిన అనంతరం ఆలయం వద్ద ఎదురుకోళ్ల కార్యక్రమం ఉంటుంది అనంతరం కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం కళ్యాణోత్సవ ఏర్పాట్లపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్దలు పాల్గొన్నారు.



## ఆదర్శనీయుడు శ్రీ రాముడు

- హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం
- ప్రజలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన హరీశ్

సిద్దిపేట , ఏప్రిల్ 5 ( సిరి న్యూస్ ) శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , హరీష్ రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని సూచించారు. హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వమైతే .. కష్టంలో కలిసి నడవాలన్నది సీతా తత్వమన్నారు. కష్టాల్లో కూడా శ్రీరాముడు మనో నిబ్బరాన్ని కోల్పోకుండా ముందుకు సాగడం వల్లనే విజయం సాధ్యమైందని హరీశ్ అన్నారు. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని చెప్పారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని అయన ఆకాంక్షించారు. ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కళ్ళలో ఆనందం నిండాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచి సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.